

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

29 ఆగస్టు 2025 పేజీలు : 08 శుక్రవారం








ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని సన్మానిస్తున్న లంబోదర గణేష్ ఉత్సవ కమిటీ నేతలు



గణేష్ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

నెల్లూరు జిల్లావ్యాప్తంగా వినాయక చవతి సందర్భంగా మంటపాలు ఏర్పాటు చేసి ఆది గురువు గజాననకు విశేష పూజలందించారు ఉత్సవ కమిటీ సభ్యులు. ఆయా మంటపాల్లో వివిధ విభిన్న ఆకారాలతో ఆ విఘ్నేశ్వర ప్రతిమలను నెలకొల్పారు. పార్వతి తనయ గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. – నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :






## భారతదేశం శక్తివంతంగా ఎదగాలి

- ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థి రాధాకృష్ణన్
- శ్రీవారి సేవలో ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్, మంత్రి నారాయణ



లోపల పేజీలో

### జిల్లాలోని సోమశిల, కండలేరు జలాశయాల్లో

## 100 టీఎంసీల నీటి నిల్వలు

- జిల్లా సాగునీటి రంగంలో ఇది నూతన అధ్యాయం
- మొదటి, రెండు పంటలకు పుష్కలంగా నీరు ఇచ్చాం
- నదుల అనుసంధానికి సీఎం బృహత్తర ప్రణాళిక
- భవిష్యత్తు తరాలకు సమృద్ధిగా నీటిని అందించడమే లక్ష్యం
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



జిల్లాలో ఎన్నడూ లేనివిధంగా రెండో పంటకు నీళ్లు ఇచ్చిన తర్వాత కూడా సుమారు 100 టిఎంసిల నీరు నిల్వ ఉండడం నెల్లూరు జిల్లా సాగునీటి రంగంలో ఒక నూతన అధ్యాయమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు.

వివరాలు 2లో

పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్య భద్రతకు అత్యధిక ప్రాధాన్యత : మంత్రి ఆనం 02 పేజీలో

### పారిశ్రామికవాడలు, ఇండస్ట్రీయల్ పార్కుల వద్ద విద్యుత్ కోతలు విధించేటప్పుడు

# ముందస్తు సమాచారమివ్వండి

- జిల్లా కలెక్టర్ ఆనంద్



నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :

పారిశ్రామికవాడలు, ఇండస్ట్రియల్ పార్కుల వద్ద విద్యుత్ కోతలు విధించునప్పుడు పరిశ్రమల వారికి ముందస్తు సమాచారం సంబంధిత విద్యుత్ శాఖ తప్పకుండా ఇవ్వాలని పారిశ్రామిక నష్టం జరగకుండా నివారించవచ్చని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగ ణంలో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సా హక కమిటీ మీటింగ్ జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో సింగిల్ డెస్క్ పోర్టల్ కింద 2723 దరఖాస్తులు రాగా అందులో 2432 దరఖాస్తులను ఆమోదించడం జరిగిందని 21 దరఖాస్తులు తిరస్కరించగా 270 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. రిజెక్ట్ అయిన దరఖాస్తులకు సంబంధించి సంబంధిత శాఖలు తగు వివరాలను కలెక్టర్‌కు తెలియజేశారు. పెండింగ్ అప్లికేషన్ ఎక్కువగా ఉన్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, లీగల్ మెట్రాలజీ శాఖలు వాటిని మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో మెగా ప్రాజెక్టుల ద్వారా 13599 మందికి పెద్ద పరిశ్రమల ద్వారా 5557 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. వరల్డ్ బ్యాంక్ సపోర్ట్ చేస్తున్న ర్యాంపు కార్యక్రమాన్ని జిల్లాలో విస్తృతస్థాయిలో చేపట్టాలన్నారు. దానికి సంబంధించిన వర్క్ షాపులు

-మిగతా 2లో

### జిల్లాలోని సోమశిల, కండలేరు జలాశయాల్లో..

# 100 టీఎంసీల నీటి నిల్వలు

- జిల్లా సాగునీటి రంగంలో ఇది నూతన అధ్యాయం
- మొదటి, రెండు పంటలకు పుష్కలంగా నీరు ఇచ్చాం
- నదుల అనుసంధానికి సీఎం బృహత్తర ప్రణాళిక
- భవిష్యత్తు తరాలకు సమృద్ధిగా నీటిని అందించడమే ప్రధాన లక్ష్యం
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఎన్నడూ లేనివిధంగా రెండో పంటకు నీళ్లు ఇచ్చిన తర్వాత కూడా సుమారు 100 టిఎంసిల నీరు నిల్వ ఉండడం నెల్లూరు జిల్లా సాగునీటి రంగంలో ఒక నూతన అధ్యాయమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. గురువారం ఉదయం నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో జిల్లాలోని జలాశయాల్లో నీటి నిల్వల పరిస్థితిపై మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ.. ప్రస్తుతం జిల్లాలోని ప్రధాన జలశయాలైన సోమశిల, కండలేరు జలాశయాల్లో సుమారు 90 నుంచి 100 టీఎంసీల సమృద్ధి నీటి నిల్వలతో కళకళలాడుతున్నాయని చెప్పారు. ఇది రైతాంగానికి, జిల్లా ప్రజలకు శుభపరిణామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలో చేపట్టిన సమర్థవంతమైన సాగునీటి నిర్వహణ వలన నేడు జిల్లాలో సమృద్ధిగా నీటి నిల్వలు అందుబాటులో ఉన్నట్లు మంత్రి వివరించారు. దాదాపు ఉమ్మడి నెల్లూరు జిల్లాతోపాటు సత్యవేడు, శ్రీకాళహస్తిని కలుపుకొని మొదటిపంటకు దాదాపు 6 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చినట్లు చెప్పారు. సోమశిల, తెలుగు గంగ ప్రాజెక్టుల్లో మొదటి పంట తరువాత కూడా రెండవ పంటకు నీళ్లు అందించినా.. ఇంకా మిగులు నీళ్లు ఉన్నాయన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా సత్యవేడు శ్రీకాళహస్తి కలిపి రెండో పంటకు 5 లక్షల 24 వేల ఎకరాలకు, ఒక్క నెల్లూరు జిల్లాలో దాదాపు 4 లక్షల ఎకరాలకు రెండో పంటకు నీళ్లు ఇచ్చినట్లు చెప్పారు. రెండో పంట చివరి దశకు వచ్చిందన్న మంత్రి, మరో 20 రోజుల్లో వరి కోతలు మొదలవుతున్నాయని చెప్పారు. సోమశిల జలాశయంలో 59 టీఎంసీలు, కండలేరు, తెలుగు గంగలో 35 టీఎంసీల నీళ్లు నిల్వ వున్నట్లు చెప్పారు. ఒక్క చుక్కనీరు కూడా వృధా కాకుండా, ప్రతి పంటకు నీరు అందించడమే ప్రధాన లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. రైతన్నలు కూడా ప్రతి నీటి చుక్కను ఉపయోగించుకోవాలి కానీ, అనవసరంగా వృధా చేయకూడదని మంత్రి విజ్ఞప్తి చేశారు. సముద్రంలోకి ఒక్క చుక్క నీరు కూడా వృధాగా పోకూడదని ప్రాజెక్ట్‌లు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ వర్షాకాలంలో వచ్చే వర్షాల వల్ల ఈ రిజర్వాయర్లు అన్ని సమృద్ధిగా నీటిని నింపడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. కృష్ణ,గోదావరి, పెన్నా నదుల అనుసంధానం చేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక బృహత్తర ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. నదుల అనుసంధానికి దాదాపు 84 వేల కోట్ల రూపాయల నదుల అనుసంధానానికి ఖర్చవుతుందన్నారు. సరిహద్దు రాష్ట్రాలతో కూడా నీటి ప్రాజెక్టుల విషయమై సీఎం చర్చిస్తున్నారని మంత్రి చెప్పారు. అతి త్వరలోనే కేంద్ర ప్రభుత్వ సహకారంతో పోలవరం పూర్తవుతుందన్నారు. త్వరలోనే బనకచర్ల ప్రాజెక్టు కూడా వినియోగంలోకి వస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలోనే హంద్రీనీవా ప్రాజెక్టు పూర్తి చేయడం జరిగిందన్నారు. భవిష్యత్ తరాలకు సమృద్ధిగా నీరు అందించాలని దృఢ సంకల్పంతో పనిచేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమంలో సోమశిల ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కేశవచౌదరి, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.


## వినాయకుని దీవెనలు అందుకున్న మంత్రి నారాయణ కుటుంబం



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు రాష్ట్రంలో ని ప్రతి కుటుంబానికి ఉండాలని.. వారంతా అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆకాంక్షించారు. వినాయక చవితి సందర్భంగా మంత్రి నారాయణ అయన సతీమణి రమాదేవి, మనవళ్లు వేద్, ఇషాన్‌తో కలిసి నగరంలోని పలు విగ్నేశ్వరుల మండపాలను దర్శించుకున్నారు.. మంత్రి నారాయణ కుటుంబ సభ్యులకు వినాయక మండపాల నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. విఘ్నేశ్వరుడు దర్శించుకొని అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయకుని దీవెనలను మంత్రి నారాయణ కుటుంబం తీసుకుంది. ముందుగా ములుముడి బస్టాండ్ సెంటర్లో శ్రీ గణేష్ మరాఠీ మిత్ర మండలి ఏర్పాటు చేసిన వినాయకుడి మండపాన్ని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ రాజస్థానీ గణేష్ యువ మిత్ర మండలి ఏర్పాటు చేసిన మండపం, లస్సీ సెంటర్లోని శివాజీ మిత్ర మండలి ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం.. ఓల్డ్ జెడ్పీ సెంటర్ ఝాన్సీరాణి యువసేన ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం, పెద్ద పోస్ట్‌ఆఫీస్ సెంటర్లోని టిడిపి యూత్ ఏర్పాటుచేసిన విఘ్నేశ్వర విగ్రహాన్ని దర్శించుకున్నారు. మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. దేవుని ఆశీస్సులతో రాష్ట్రం అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషించారు. కార్యక్రమంలో బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు, వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేతరెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు తదితరులు పాల్గొన్నారు.

## పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్య భద్రతకు అత్యధిక ప్రాధాన్యత

### 100 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి ఆనం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** పేద, మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పిస్తూ, వారికి అన్నివిధాల ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిలుస్తుందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. గురువారం ఉదయం నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని 100 మంది బాధిత కుటుంబ లబ్ధిదారులకు సుమారు రూ. 83.34 లక్షలు విలువైన సీఎం రిలీఫ్ పండ్ చెక్కులను ఆయా మండలాల కన్వీనర్లతో కలిసి మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ.. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్నారని చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ఏ ఒక్క రూ కూడా ఇబ్బందులు పడ కూడదనే ఉద్దేశంతో నే 175 నియోజకవర్గాల్లో కోట్లాది రూపాయలను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిస్తున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో 2024 ఆగస్టు నుంచి ఇప్పటి వరకు ఒక్క ఆత్మకూరు నియోజకవర్గంలో 381 కుటుంబాలకు 4.20 కోట్ల రూపా యలు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం అందించి, ఆ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచినట్లు చెప్పారు. ఆత్మకూరులో వున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని కూడా 250 పడకల ఆసుపత్రిగా స్థాయిని పెంచి పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అన్ని మండలాల్లో కూడా ప్రభుత్వ ఆసుపత్రులను అన్నివిధాలా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. పేదలకు మంచి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు.

### జిల్లాలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు రూ.12.80 కోట్లు నిధులు మంజూరు : డిప్యూటీ సీఎంకు

### ధన్యవాదాలు తెలిపిన మంత్రి

రాష్ట్రంలో గ్రామపంచాయతీ బలోపేతంపై డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ప్రత్యేక దృష్టించారని మంత్రి ఆనం చెప్పారు. జిల్లాలోని 40 గ్రామ పంచాయతీలకు నూతన భవనాలను డిప్యూటీ సీఎం మంజూరు చేసినట్లు చెప్పారు. ఒక్కొక్క గ్రామ పంచాయతీ భవనానికి రూ.32 లక్షల చొప్పున జిల్లాలో సొంత భవనాలు లేని గ్రామపంచాయతీలకు 12.80కోట్లు నిధులను డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మంజూరు చేయడం పట్ల మంత్రి ఆనం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలోని గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి 50 కోట్లను కూడా డిప్యూటీ సీఎం మంజూరు చేసినట్లు మంత్రి ఆనం చెప్పారు.

## భూసేకరణను త్వరతగతిన చేపట్టండి

### అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో అవసరమైన భూసేకరణను త్వరితగతిన చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ల్యాండ్ ఎక్విజేషన్‌పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నడికుడి – శ్రీకాళహస్తి బ్రాడ్ గేజ్ నిర్మాణానికి సంబంధించి భూసేకరణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే భూమిని ఇచ్చిన వారికి నష్టపరిహారం వెంటనే చెల్లించాలని ఆయన సూచించారు. రైలు ఓవర్ బ్రిడ్జిలు రైలు అండర్ బ్రిడ్జిలు ఏర్పాటుకు సంబంధించి పనులు వేగవంతం చేయాలన్నారు. బుచ్చి – దగదర్తి రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ఏర్పాటు, గిలకపాడు, వీరయ్యపాలెంలో మంచినీటి పైపులైను అదే విధంగా వినుమూరులో మంచి నీటి పైపులేని ఏర్పాటుపై సమీక్షించారు. ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బద్వేలు నుంచి నెల్లూరు వరకు ఫేస్ వన్, ఫేస్ టు కింద నేషనల్ హైవే ఏర్పాటుకు సంబంధించి భూ సేకరణ తదితర అంశాలను చర్చించారు. అవసరమైన చోట అటవీ శాఖ అనుమతులు తీసుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కే.కార్తీక్, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ, రెవిన్యూ డివిజన్ అధికారులు పావని, అనూష వంశీకృష్ణ, డిఐఈపిసి మెంబర్ భక్తవత్సలం తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ కోతలు విధించేటప్పుడు

## ముందస్తు సమాచారమివ్వండి

*(మొదటి పేజీ తరువాయి)*

ఎప్పటికప్పుడు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం ఇండోసల్ ప్రైవేట్ లిమిటెడ్జ్ జాసన్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్, ఉత్కర్ష అల్యూమినియం దాతునిగాం లిమిటెడ్, క్రిబ్కో గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, ఎస్‌ఆర్సి ఎకోటెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, విశ్వసముద్ర బయో ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ తదితర కంపెనీలు ఏర్పాటుకు సంబంధించి పురోగతిని పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రైమ్మినిస్టర్ ఎంప్లాయ్మెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ కింద జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో 124 దరఖాస్తులను ఫిజికల్ గా గ్రౌండ్ చేయడం జరిగిందని, అదేవిధంగా ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు తరఫున 42 దరఖాస్తులను గ్రౌండ్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రైమ్ మినిస్టర్స్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాంను వేగవంతం చేయాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు. పరిశ్రమలకు అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేయాల్సిందిగా ఆయన సూచించారు. ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్ కూడా మంజూరు చేశారని వివరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కే. కార్తీక్, జిల్లా పరిశ్రమల శాఖ జిఎం మారుతి ప్రసాద్, ఏపీఐఐసీ జెడ్ఎం శివకుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారులు పావని, అనూష, వంశీకృష్ణ, వివిధ పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయాలని రైతుల ఆందోళన

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న స్మార్ట్ మీటర్ల ఏర్పాటు విధానాన్ని రద్దు చేయాలని సిపిఎం, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం మండలంలోని కుర్రపల్లి లోరైతులు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ.. పెంచిన ట్రా ఆఫ్ ఛార్జి లను, పెంచిన విద్యుత్ ఛార్జీలను రద్దు చేయాలన్నారు. వ్యవసాయ పంప్ సెట్ ల మోటర్లకు మీటర్లు పెట్టే విధానం రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలన్నారు. స్మార్ట్ మీటర్ల విధానాన్ని అన్ని రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్న మన రాష్ట్రం అమలు చేయడం దారుణంగా ఉందన్నారు. ఈ విధానం ద్వారా విద్యుత్ బిల్లు అధిక మొత్తంలో వస్తాయన్నారు. ఫలితంగా రైతులు ఇక్కట్లు పడతారన్నారు. ఎన్నికలకు ముందు మంత్రి లోకేష్ బాబు స్మార్ట్ మీటర్లను పగలగొట్టమని చెప్పారని గుర్తు చేశారు. ఆదాని కంపెనీకి లాభం చేకూర్చే విధంగా ప్రభుత్వం, పాలకులు వ్యవహరిస్తున్న రన్నారు.ప్రతి ఒక్కరూ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలన్నారు. ప్రభుత్వం పునరాలో చించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రైతులందరికీ సరిపడా యూరియాను ప్రభుత్వం అందించి



మార్క్ఫెడ్ ద్వారా రైతులకు సరఫరా చేయాలన్నారు. యూరియా అందు బాటులో లేక ఇప్పటికే అనేకమంది రైతులు ఇబ్బందులు పడుతున్నార న్నారు. స్మార్ట్ మీటర్ల విధానం రద్దు, యూరియా సరఫరా చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలో చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం కార్యదర్శి కోడె రమణయ్య రైతుల పాల్గొన్నారు.

# దేవాలయ అభివృద్ధి ధ్యేయంగా పాలక మండలి కమిటీ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామంలో వెలసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి నూతన పాలకమండలి దేవాలయ అభివృద్ధి చేయంగా పనిచేస్తుందని ఆలయ మాజీ పాలకమండలి చైర్మన్ లెక్కల చిన్న కొండారెడ్డి దేవాలయ అభివృద్ధి దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు అంకి నపల్లి ఓబుల్‌రెడ్డి మరో మాజీ చైర్మన్ లెక్కల పెదమాల కొండారెడ్డిలు తెలిపారు గురువారం ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఆలయ నూతన పాలకమండలి శుక్రవారం ప్రమాణ స్వీకారం చేస్తుందని తెలిపారు గతంలో కంటే ఒక నూతన ఒరవడిని సృష్టిస్తూ మహిళా చైర్మన్ గా లెక్కల కాంతరెడ్డిని ఎంపిక చేయడం జరిగిందన్నారు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆశీస్సులతో నూతన వరవడికి శ్రీకారం చుట్టామన్నారు అదే విధంగా పాలకమండలి సభ్యులుగా అధిక శాతం మహిళలే ఉన్నారన్నారు ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేసి ఆదాయ మార్గాలను అన్వేషిస్తున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా ఈ ఆలయాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన టెంపుల్ టూరిజం లోకి తీసుకురావాలనే ప్రయత్నాలు చేస్తున్నట్లు వారు తెలిపారు అప్పుడే ఆలయం మరింతగా అభివృద్ధి చెంది భక్తులకు అవసరమైన మరిన్ని సౌకర్యాలను కల్పించేందుకు వీలుంటుంది అన్నారు అంతే కాకుండా శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో ప్రతి శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఏర్పాటు చేసి శనివారం వచ్చే భక్తులకు అవసరమైన సేవలను అందించేందుకు ప్రయత్నిస్తున్నట్లు వారు తెలిపారు అంకినపల్లె ఓబులరెడ్డి మాట్లాడుతూ.. ఈ ఆలయం 2008వ సంవత్సరంలో లెక్కల పెదమాల కొండారెడ్డి పాలక మండలి చైర్మన్గా ఎన్నికైన సమయంలో ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు క్షేత్రపాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆల యాన్ని ఏర్పాటు చేశారన్నారు సుమారు రెండు కోట్ల రూపాయలతో ఆల యాన్ని వివిధ దశలుగా అభివృద్ధి చేశారని తెలిపారు అదేవిధంగా ఆలయ అభివృద్ధికి తర్వాత వచ్చిన ధర్మకర్తలు కృషి చేస్తూ ప్రస్తుత దశకు తీసుకు వచ్చారన్నారు. ఈ ఆలయం ఎంతో ప్రాచీనమైనదని మహిమాన్వి తమైనది కనుక ఈ ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేసి ఎక్కువ మంది భక్తులు దర్శించుకునేందుకు తగిన విధంగా నూతన పాలకమండలి కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ విశిష్ట అతిథిగా ప్రముఖ సినీ హీరో గుమ్మకొండ కార్తికేయ హాజరుకారున్నారని వారు తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రమాణ స్వీకారోత్సవాన్ని విజయవంతం చేసి స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రు లు కాగలరని వారు తెలిపారు. కార్యక్రమంలో అన్నపురెడ్డి తిరుపాల్రెడ్డి అన్నపురెడ్డి ధర్మారెడ్డి బోగిరెడ్డి నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

## పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలి

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధి లోని అన్ని డివిజన్లలో తాగునీటి కుళాయి కనెక్షన్లను క్రమబద్ధీకరించి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని కార్పొరేషన్ టిపిఆర్ఓ వాసు బాబు, ఇంజనీరింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషగిరిరావు లు వార్డు సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో ఇంజనీరింగ్ విభాగం అధికారు లు, వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులతో వారాంతపు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని గృహాలకు తాగునీటి కనెక్షన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పన్ను పరిధిలోకి రాకుండా అక్రమం గా వాడుతున్న కుళాయిలను గుర్తించి పన్నులు నమోదు చేయాలని సూచించారు. సచివాలయాల పరిధిలో అనధికార కుళాయి కనెక్షన్లను గుర్తించి వాటిని క్రమబద్ధీకరించడంలో అమెనిటీస్ కార్యదర్శులు బాధ్యత వహించాలని సూచించారు. సర్వేల ద్వారా గుర్తించిన అనధికార కనెక్షన్ల యజమానులకు నోటీసులు జారీ చేసి, వాటిని క్రమబద్ధీకరించి, పన్ను పరిధిలోకి తీసుకువచ్చి, పన్నుల వసూళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. పన్నుల వసూళ్ల ప్రక్రియతో పాటు సచివాలయాల పరిధిలో తాగునీటి సరఫరా పైపులైన్ల లీకేజీ, మరమ్మతు అవసరమైన పైపులైన్ల వివరాలను వార్డు అమెనిటీస్ కార్యదర్శులు, ఫిట్టర్లు సంయుక్తంగా సమగ్ర నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ విభాగం డిఈఈ ప్రసాద్, అసిస్టెంట్ ఇంజనీర్లు, వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు, ఫిట్టర్లు పాల్గొన్నారు.

## వెంకన్నని దర్శించుకున్న వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** ఎన్డీఏ కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తో కలిసి నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, పలువురు టిడిపి నేతలు గురువారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శనాల సమయంలో కలియుగ ప్రత్యక్ష దైవం, అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. ఈ సందర్భంగా వేద పండితులు రంగనాయకుల మండపం వద్ద వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాద వినియోగాలను అందజేశారు. అనంతరం ఉపరాష్ట్రపతి అభ్యర్థి రాధాకృష్ణన్ కు రేణిగుంట విమానాశ్రయంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు మామిడాల మధు, నెల్లూరు నగర కార్పొరేటర్లు కర్తం ప్రతాపరెడ్డి, వేనాటి శ్రీకాంత్ రెడ్డి, పొట్లూరి రామకృష్ణ, గణేశం వెంకటేశ్వర్లు, సయ్యద్ ఇంతియాజ్ రోజ్దార్ పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక చవితి వేడుకలు



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** శ్రీ శివకేశవుల దేవస్థానం, రాజ గోపాలపురం, కొండా బాలరామి రెడ్డి వీధి, క్రాంతినగర్ నందు శ్రీకృష్ణ వినాయకుడును తాత్కాలిక విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహ కులు మాట్లాడుతూ.. వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు గురువారం తెలిపారు. పై కార్యక్రమంకు దాతలుగా కొండా ఈశ్వర్ రెడ్డి, అనపల్లి సన్నీష్ రెడ్డి, రాటకొండ రమణయ్యనాయుడు, కార్యనిర్వాహకులుగా విజయ్, గోవింద్, బలుసు, నంద, మునిరాజ, సాయి, ప్రణయ, గోవర్ధిని ప్రణతి, నృకేశ్వర్ వ్యవహరించారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు నిమజ్జనోత్సవం నిర్వహిస్తామని ట్రస్ట్ చైర్మన్ దర్శిగుంట పెంచలయ్య తెలియజేశారు.

## వ్యవసాయ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి సబ్ డివిజన్ పరిధిలోని వ్యవ సాయ సిబ్బంది రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పంటల సాగులో తగు సస్యరక్షణ చర్యలు చేపట్టాలా అవగాహన కల్పించాలని వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మీమాధవి పేర్కొన్నారు. స్థానిక కార్యాలయంలో గురువారం సబ్ డివిజన్ పరిధిలోని సీతారామపురం, ఉదయగిరి, దుత్తలూరు, వరికుంటపాడు, మర్రిపాడు మండలాలకు చెందిన వ్యవసాయాధికారులు, విస్తరణాధికారులు, వీఏఏలు, వీహెచ్ఎల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడు తూ.. పంట సాగు చేసిన రైతులు ఈ-పంట నమోదు చేసుకోవాలన్నారు. ఈ-పంట నమోదుతోనే ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందుతాయ న్నారు. వ్యవసాయ అధికారులు అధిక దిగుబడులనిచ్చే వంగడాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధి కారులు చెన్నారెడ్డి, విజయ భాస్కర్, మదన్, సునీల్, ఏఈవోలు భోగ్యం సుధీర్, సుస్మిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డీజేలకు అనుమతి లేదు : ఎస్ఐ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే నిమజ్జనోత్సవ కార్యక్రమంలో డీజేలకు ఏలాంటి అనుమతి లేదని ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి గురువారం పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా స్థానిక పోలీస్టేషన్లో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

### గణనాథుడు విఘ్నాలను తొలగించి..

## సకల శుభాలు ప్రసాదించాలి

▶ వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, పట్టాభిరామి రెడ్డి



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని స్థానిక 4వ డివిజన్ జాకీర్ హుస్సేన్ నగర్ న్యూ కాలనీ ప్రాంతంలో టిడిపి యువ నాయకులు కాకర్ల గోవర్ధన్ ఏర్పాటుచేసిన విఘ్నేశ్వర మండపాలను రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి గురువారం సందర్శించారు. అనంతరం పేదలకు వృద్ధులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ గణనాథుని దివ్య ఆశీస్సులు నగర ప్రజలందరిపై ఉండాలని విఘ్నాలు తొలగి ప్రతి ఒక్కరి జీవితాలలో సుఖ సంతోషాలు నిండాలని ఆకాంక్షించారు. విఘ్నాలను తొలగించే గణనాథుడు సకల శుభాలు ప్రసాదించాలని కోరారు. ఇలాంటి మహత్తర కార్యక్రమం చేపట్టిన కాకర్ల గోవర్ధన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు లెక్కిన్ రెడ్డి, ముడియాల నారాయణరెడ్డి, కృష్ణ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నేడు నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామంలోని నీలగిరి పర్వతంపై వెలసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం ఈనెల 29వ తేదీన అంగరంగ వైభవంగా జరిపేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఆలయం ప్రాచీనమైన మహిమాన్వితమైనదిగా విరాజులతో ఉందని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారు భక్తుల కోర్కెలను తీర్చే కల్పవల్లిగా భక్తుల కొంగుబంగారమై విరాజిల్లుతున్నారు ఇక్కడ స్వామివారి దయవల్ల ఎంతోమంది వారి వృత్తులలో ఉత్తమ స్థానాన్ని అభివృద్ధి పరిచేందుకు సాయి శక్తుల కృషి చేస్తున్నారన్నారు అందులో భాగంగానే దేవస్థాన అభివృద్ధి ప్రదాత మాజీ పాలకమండలి చైర్మన్ ఎల్ సి కొండారెడ్డి సతీమణి లెక్కల కాంతరెడ్డి పాలకమండలి చైర్మన్గా సభ్యులుగా ఆకిలి రవి ప్రసాద్ బొల్లా వెంకట గోపికృష్ణ భోగి రెడ్డి శర్వాణి చంచల సుభాషిని మీసాల నరసమ్మ అంకెనపల్లి నరసింహారెడ్డి కొండూరు అంకమ్మ చిరివెళ్ల మహేష్ తదితరులతోపాటు దేవస్థాన ప్రధాన అర్చకులు సత్యనారాయణ చార్యులు దేవస్థాన ఈవో బి.శాంతయ్య వీరిచే ప్రమాణ స్వీకారం చేయించనున్నారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రముఖ సినీ హీరో గుమ్మడి కొండ కార్తికేయ రెడ్డి హాజరుకానున్నారని కనుక స్వామి వారి భక్తాదులెల్లరు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మాజీ ధర్మకర్త లెక్కల చిన్న కొండారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# సొసైటీ చైర్మన్‌గా అమ్మినేని సుబ్రమణ్యం ప్రమాణస్వీకారం



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొత్త కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్‌గా అమ్మినేని సుబ్రహ్మణ్యం నాయుడు, ఇతర కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం అమ్మినేని సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ.. సొసైటీ అభివృద్ధి రైతుల శ్రేయస్సుకోసం కృషి చేస్తానని తెలిపారు. అంతేకాకుండా ఈ యొక్క సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి రాజీ పడట్లేదని ఆయన స్పష్టం చేశారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని విమర్శించారు. మైనింగ్ వాహనాల వల్ల సైదాపురం మండలంలోని రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. రైతులకు చంద్రబాబు నాయకత్వంలోని టిడిపి ప్రభుత్వంలోనే తొలి ప్రాధాన్యత లభిస్తుందని కురుకుండ్ల రామకృష్ణ పేర్కొన్నారు. రైతులు సహకార బ్యాంక్ అందిస్తున్న సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక చవితి వేడుకలు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో వినాయక విగ్రహాలను తాత్కాలికంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద రెండవ రోజు గురువారం అన్నదాన కార్యక్రమాలను ఉట్టి మహోత్సవాలను నిర్వహించారు అలాగే కావలి ఎడవల్లి గ్రామంలో మహాలక్ష్మమ్మ సెంటర్ యూత్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యువత మాజీ అధ్యక్షులు ఏలూరు మాలాద్రి నాయుడు సర్పంచ్ ఎం.ధనమ్మ వార్డు సభ్యులు మన్నెం మోహన్ రావు నీటి సంఘం అధ్యక్షులు పట్టం శ్రీనివాసులు గ్రామస్తులు పాల్గొన్నారు. అలాగే అనుమసముద్రం వినాయక సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద రెండు రోజుల నుంచి అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సోమవరపు సుబ్బారావు గరికిపాటి చిన్నయ్య సోమవరపు సురేష్ అజయ్ అశోక్ నాగరాజు అనిల్ రాహుల్ మహేంద్ర, గంగయ్య, ఉదయ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను నిర్వహిస్తున్నారు.

# కార్పొరేటర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన వైసీపీ నేతలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి, నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, శాసనమండలి సభ్యులు, నెల్లూరు నగర సమన్వయకర్త పర్వత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి నెల్లూరు రూరల్ నియోజకవర్గ, 37వ డివిజన్ ఓల్డ్ మిల్ట్రీ కాలనీ నందు ఇటీవల కాలంలో అక్రమ కేసులో ఇరికించిన నెల్లూరు నగర అధ్యక్షుడు, 37వ డివిజన్ కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్ ఆచూకీ కోసం అనే నెపంతో మాటి మాటికి శ్రీనివాస్ యాదవ్ ఇంటికి వెళ్లి వారి ఫ్యామిలీ మెంబర్స్‌ని అధికార పార్టీ నాయకుల ఆజ్ఞలతో పోలీసు అధికారులు అనేక రకాలుగా అభ్యంతకర పదజాలంతో మాట్లాడి ఇబ్బంది పెడుతున్న తరుణంలో వారి నివాసం నందు వారి కుటుంబ సభ్యులని కలుసుకుని మీకు మీ కుటుంబానికి వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ,జిల్లా నాయకులు మేము అందరం మీకు అండగా ఉంటామని దేనికి భయపడవద్దని ధైర్యంగా ఉండాల్చిందిగా ధైర్యం చెప్పి పోలీస్ అధికారులు ప్రవర్తించిన తీరు గురించి వివరంగా అడిగి తెలుసుకుని బొబ్బల కుటుంబ సభ్యులని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ జిల్లా పార్టీ నాయకులు, నెల్లూరు రూరల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడికి పూజలు : ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని శివాజి సెంటర్‌లో ఏర్పాటు చేసిన తాత్కాలిక వినాయక విగ్రహం వద్ద బుధవారం ఉదయం పూజా కార్యక్రమానికి విచ్చేసిస్వామి వారిని దర్శించుకున్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పీ. సురేంద్ర రెడ్డి. ఆర్టీసీ చైర్మన్ సన్నపు రెడ్డి సురేష్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు శిపా వంశిధర్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీఎస్‌యూలో జాతీయ అంతరిక్ష దినోత్సవం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీయడానికి ఎలోక్యూషన్, వ్యాసరచన, పోస్టర్ పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. విశ్వవిద్యాలయం, అనుబంధ కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీలలో విజేతలకు ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాస రావు, రిజిస్ట్రార్ డా. కె.సునీత బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ.. అంతరిక్ష పరిశోధన వ్యవసాయం, వాతావరణ సూచన, రక్షణ వంటి రంగాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. విద్యార్థులు పరిశోధనలో ముందుకు రావాలని సూచించారు. రిజిస్ట్రార్ సునీత మాట్లాడుతూ.. మహిళలు కూడా అంతరిక్ష పరిశోధనలో ముఖ్య పాత్ర పోషించవచ్చునని తెలిపారు. ఉపన్యాస పోటీలో టీ.దిల్సాద్, వ్యాస రచనలో చి.వినీలా, పోస్టర్ పెయింటింగ్‌లో ఎం.తనుజ ప్రథమ బహుమతులు గెలుచుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్. విజయ, విభాగాధిపతి డా. ఎ.శివశంకర్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కంటే విద్యా దానం గొప్పది




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** అన్ని దానాలలోకల్లా విద్యా దానం గొప్పదని మండల అభివృద్ధి అధికారి అప్పాజీ పేర్కొన్నారు. గురువారం స్థానిక స్త్రీ శక్తీ భవనంలో మండల ఉల్లాస్ శిక్షణలో భాగంగా మండల విద్యాశాఖ అధికారులు టి.వెంకటేశ్వర్లు, తోట శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండల స్థాయి ఉల్లాస్ శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా 100 రోజులలో తీర్చి దిద్దడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం అని మండల స్థాయిలో 1492 మందిని నిరక్షరాస్యులుగా గుర్తించామని ఈ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు మండలస్థాయిలో 149మంది వివోఏలను నియమించడం జరిగిందని ఒక్కొక్క వివోఏకు పదిమంది చొప్పున కేటాయించామని ప్రతిరోజు 5 గంటల నుండి ఏడు గంటల లోపల ఒక గంట పాటు వీరికి అక్షరాభ్యాసం చేయాలని తెలియజేశారు. ఈ ఉల్లాస్ కార్యక్రమంలో 14 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల లోపు వారికి విద్యాభ్యాసం చేయుటకు ముందుకొచ్చిన వివోఏలను అభినందించారు. కార్యక్రమంలో సిఆర్ఎంటిలు, రిసోర్స్ పర్సన్ ఎండి కరీముల్లా, వయోజన విద్య కోఆర్డినేటర్ అంకారావు, ఏపీఎం తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ నేతల్లోనే పెద్ద దొంగ ఎమ్మెల్యే కావ్య

## వైసీపీ నాయకుడు సమీర్ ఖాన్ ఆరోపణ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రాజకీయ నాయకుల్లో పెద్ద దొంగ ఎవరంటే కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని వైఎస్ఆర్సిపి మేధావుల ఫోరం రాష్ట్ర అధికార ప్రతినిధి సమీర్ ఖాన్ ఆరోపించారు. గురువారం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అరాచకాలు అకృత్యాలు పెచ్చు మీరిపోయాయన్నాని పేర్కొన్నూటమి ప్రభుత్వం రాజకీయనేతల కుటుంబాల మధ్య చిచ్చుపెట్టేలా దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతుందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యాలు, అక్రమాలను ప్రశ్నిస్తున్న వారిపై కేసులు పెట్టి జైలుకు పంపే పరిస్థితి తీసుకొచ్చారన్నారు. వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్ చార్జ్ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిపై ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆయన చౌకబారుతనానికి నిదర్శనం అన్నారు. కావ్య కృష్ణారెడ్డి ప్రెస్ మీట్‌లు పెట్టి మాట్లాడే భాష జుగుప్సకరమని ఆయన మాట్లాడే భాషను కావలి ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు. మాట వస్తే నేను నిజాయితీపరుడ్ని నేను సచీలుడ్ని అని చెప్పుకునే కావ్య కృష్ణారెడ్డి క్రషర్లు పెట్టి అక్రమంగా గ్రావెలు, ఇసుక, మట్టి దోచుకు తింటున్నారని అన్నారు. కావ్య కృష్ణారెడ్డికి ప్రజలు ఎమ్మెల్యే పదవి కట్టబెట్టింది ఇతరులను దూషించడానికో, లేక అవహేళనగా మాట్లాడడానికో కాదని ప్రజలకు ఏదైనా మంచి చేస్తాడని భావించి ఆ పదవిని ప్రజలు అప్పగించారన్న విషయాన్ని కావ్య కృష్ణారెడ్డి గుర్తు పెట్టుకోవాలన్నారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఉపాధ్యాయుడిగా, విద్యావేత్తగా ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన వ్యక్తిఅన్న విషయాన్ని ఎమ్మెల్యే కావ్య కృష్ణ రెడ్డి గుర్తుపెట్టుకోవాలన్నారు. అయన వాడిన భాష కంటే హీనమైన భాష మాకు వచ్చని కానీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాకు నేర్పిన సంస్కారం అడ్డు వస్తుందన్నారు. హుందాగా రాజకీయాలు చేస్తే ప్రజలు గౌరవిస్తారు అన్న విషయాన్ని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గుర్తుపెట్టుకుని నడుచుకోవాలని హితవు పలికారు. అక్రమ మైనింగ్ చేస్తున్నది వాస్తవం కాదా ఆ విషయాన్ని కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి.. బయటపెట్టాలని చూస్తే ఆయనపై హత్యాయత్నం కేసు నమోదు చేయడం దుర్మార్గమన్నారు. వైఎస్ఆర్సిపి నేతలపై ఎన్ని అక్రమ కేసులు నమోదు చేసిన కూటమి ప్రభుత్వం చేస్తున్న ఆకృత్యాలను ప్రశ్నిస్తూ ప్రజలకు అండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. ఇప్పటికైనా కావ్య కృష్ణారెడ్డి పద్ధతి మార్చుకోవాలని ఆయన వద్ద ఉన్న చెంచాల చేత ఇష్టం వచ్చినట్లు మాట్లాడించి పరువు తీసుకోవద్దని హితవు పలికారు. కావ్య కృష్ణారెడ్డి నోరు అదుపులో పెట్టుకొని భాష మార్చుకొని మాట్లాడితే.. బాగుంటుందన్నారు. అలా కాదని ఇలాగే చౌకుబారు మాటలు, వ్యక్తిగత విమర్శలు చేస్తూ పోతే కావలి ప్రజలే నిన్ను తరిమికొట్టే రోజు వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల



**దుత్తలూరు/వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని దుత్తలూరు మండలం దుత్తలూరు 1 రేషన్ దుకాణం పరిధిలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి జనసేన పిఓసి కొట్టే వెంకటేశ్వర్లు బిజెపి నాయకులతో కలిసి స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఎంతో పట్టుదలతో పేదప్రజలకు ఉపయోగపడే విధంగా రేషన్ కార్డుల్లో ఎలాంటి తప్పులు లేకుండా నూతనంగా సాంకేతికత జోడించి స్మార్ట్ రేషన్ కార్డులు తయారు చేయించి లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. స్మార్ట్ కార్డు పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను తమ సెల్ ఫోన్‌లో స్కాన్ చేస్తే లబ్ధిదారుల వివరాలన్నీ వస్తాయన్నారు. గతంలో రేషన్ కార్డుల్లో అనేక తప్పులు ఉండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే వారిని ఇక ఆ ఇబ్బందులు ప్రజలకు తీరినట్లేనని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు అందించి సూపర్ హిట్ కొట్టిందని ఆయన పేర్కొన్నారు. ఉదయగిరి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు డీసీఎం పవన్ కళ్యాణ్ యువనేత మంత్రి నారా లోకేష్‌లతోడ్పాటుతో కృషి చేస్తున్నా న్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాడవాడలా పూజలు అందుకుంటున్న గణనాథులు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మండలంలో వాడవాడల గణనాథులు కొలువుదీరి పూజలు అందుకుంటున్నారు వింజమూరులోని బంగ్లా సెంటర్ శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో వైశ్య బజార్ నందు యాదవ బజారు నందు గణనాథులు కొలువైయున్నారు. అదేవిధంగా నడుమూరు కొత్తూరు ఎర్రబల్లి పాలెం శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి ఆలయం నందు గణేశుడు కొలువుదీరి పూజలు అందుకుంటున్నారు అర్చకులు గణనాథులకు తొలి పూజగా శాస్త్రవిధిగా వేదమంత్రాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు స్వామివారు కొలువై ఉండడానికి ఏర్పాటుచేసిన మండపాలు మామిడి తోరణాలతో రంగు రంగుల విద్యుత్ దీపాలంకరణతో వాస్తవంగా స్వామివారి వచ్చి ఇక్కడ కొలువైనరా అనేవిధంగా ఈ మండపాలు ఏర్పాటును వినాయక భక్త బృందాలు ఏర్పాటు చేశారు భక్తులు స్వామి వారి పూజా కార్యక్రమాలకు కాయ కర్పూరంతో హాజరయ్యారు స్వామి వారి పూజా కార్యక్రమాలలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి పునీతులయ్యారు.

## రంగనాథుని హుండీ లెక్కింపు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రంగనాయకులపేటలో వెలసియున్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానం నందు గురువారం ఉదయం హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఆగస్టు 24వ తేదీ నుండి 28వ వరకు 126 రోజులకు భక్తులు హుండీలో వేసిన కానుకలు లెక్కింపగా 15,89,071/- రుపాయలు భక్తుల ద్వారా వచ్చినవి. ఈ హుండీ కార్యక్రమంకు పర్యవేక్షణాదికారిగా సిహెచ్.శ్రీనివాస బాబు, ఇన్ స్పెక్టర్, దేవాదాయ శాఖ, నెల్లూరు వారు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డి, సంతపేట పోలీస్ సిబ్బంది, రెవెన్యు అధికారులు, స్టేట్ బ్యాంఫ్ ఆఫ్ ఇండియా - రిటైర్డ్ సిబ్బంది, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ ఎంఎంబి బ్రాంచ్ సిబ్బంది, దేవస్థాన సిబ్బంది ఇంకా భక్తులు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగిందని ఆలయ అధికారులు తెలిపారు.

## తొలగించిన పెన్షన్లను వెంటనే పునరుద్ధించాలి : వైసీపీ




**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** వృద్ధులకు, దివ్యాంగులకు తొలగించిన పెన్షన్లను వెంటనే పునర్దించాలని మర్రిపాడు మండల వైసిపీ కన్వీనర్ చెన్ను వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. ఆయన గురువారం మండలంలోని వైసీపీ శ్రేణులతో కలిసి మండల పరిషత్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతూ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదాయం పెంచుకోవడం కోసం అర్హులైన వృద్ధుల పెన్షన్ తొలగించడం బాధాకరమన్నారు. పెన్షన్లు తొలగించిన వారిలో అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ వచ్చేటట్టు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో నాగేశ్వరప్రసాద్‌కి వినతిపత్రం అందజేశారు. కూటమి ప్రభుత్వ అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో గుణపాఠం చెప్పడానికి ఎదురు చూస్తురన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైసిపీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు, బొర్రా వెంకట సుబ్బారెడ్డి, ప్రతాప్ రెడ్డి, అశోక్, తదితర వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణేష్ విగ్రహ పూజాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న అన్నపూర్ణ మార్కెట్లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద కమిటీ వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు సేకరించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. కావలి పట్టణ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య, విగ్రహ కమిటీ సభ్యులు, అన్నపూర్ణ క్లాత్ మార్కెట్ వారు పాల్గొన్నారు.

## అన్నపగుంటను పరిశీలన : మున్సిపల్ కమిషనర్



**కావలి, మేజర్‌న్యూస్ :** ఇటీవల కురిసిన వర్షాలకు కావలి అన్నప్పకుంట నుంచి వస్తున్న నీరు నీటి వలన అక్కడ ప్రదేశం హస్తవ్యస్తంగా తయారైనది. జనతా పేటలో నుంచి వస్తున్న నీటి ని ఎక్కువ ఫ్లో కాకుండా మెషను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మిస్ వల్ల వచ్చే చెత్తచెదారం మెష్ కి అడ్డుగా నిలిచిపోవడం వల్ల అక్కడ పరిస్థితులు పారిశుధ్యం ఘోరంగా తయారైందని తెలుసుకున్న కావలి మున్సిపల్ కమిషనర్ ఆ ప్రాంతానికి తన సిబ్బందితో కలిసి పర్యటించారు. ప్రజలకు ఇబ్బందికరంగా తయారైన ముందున్న అక్కడ ప్రాంతాన్ని పరిశీలించి సహాయక చర్యలు త్వరగా వేగవంతంగా జరిగించాలని కింద సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రదేశంలో నివసిస్తున్న ప్రజలకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా ప్రదేశాన్ని పరిశుభ్రంగా చేసేందుకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ అమరవీరుల త్యాగాలను వృధా కానివ్వం : సీపీఎం

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** విద్యుత్ వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని నిలిపివేయాలని, పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని కోరుతూ నెల్లూరు రూరల్ మండలంలోని దేవరపాలెం గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సిపిఎం నెల్లూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు మండల కార్యదర్శి పూడిపర్తి జనార్దన్లు మాట్లాడుతూ.. గత 25 సం. ల క్రితం మన రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు ప్రజలపై 1000 కోట్లు విద్యుత్ చార్జీలను పెంచి వినియోగదారులపై భారాలు మోపడంతో పెద్ద ఎత్తున జనంలో వ్యతిరేకత వచ్చి హైదరాబాదులోని షహీద్ చౌక్ బషీర్ బాగ్‌లో ఉద్యమించిన వారిపై పోలీసులు చేత కాల్పులు జరిపించడం తో ముగ్గురు అమరులయ్యారని, దానితో గత సంవత్సరం వరకు విద్యుత్ ఛార్జీల భారాలను మోపేందుకు జంకి, నేడు విద్యుత్ వినియోగ దారులకు స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని, మరో12వేల కోట్లు విద్యుత్ భారాలను మోపుతున్నారనిఅన్నారు. కాబట్టి మోడీ అదాని విద్యుత్ సంస్కరణలో భాగంగా స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని వెంటనే నిలి పివేయాలని, పెంచిన విద్యుత్ ఛార్జీలు ట్రూ అప్ చార్జీలను, సర్దుబాటు ఇంధనపు చార్జీలను స్మార్ట్ మీటర్ల రద్దు తదితర ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతామని అమరవీరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామిల సాక్షిగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ సభ్యులు ఎంవి రమణ ఎడవల్లి రమణయ్య, అట్లా అనిల్, జానా లక్ష్మీ ప్రసాద్ పర్చూరు ప్రభాకర్, గుడి రవీంద్ర, గడ్డం వెంకటేశ్వర్లు, శ్రీపతి వెంకయ్య, బి.వెంకటసుబ్బయ్య, విరువురు వెంకటరమణయ్య, శ్రీపతి నరసయ్య, బిరుదోలు వేణు తదితరులు పాల్గొన్నారు.




## గంగుల వారి చెర్లోపల్లిలో ముగ్గుల పోటీలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మండలం గంగుల వారి చెర్లోపల్లి గ్రామంలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగాగురువారం ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచి మతకాల శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు హాజరయ్యారు. పోటీల్లో విజేతలకు బొల్లినేని వెంకట రామారావు బహుమతులు ప్రధానం చేశారు. పాల్గొన్న మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ముగ్గులు అందంగా వేశారని వారికి అభినందనలు తెలియజేశారు. విజేతలతోపాటు పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ తన తరపున కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బొల్లినేని వెంకట రామారావుకు ఘనస్వాగతం పలికారు. పోటీల్లో పాల్గొన్న మహిళలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## రంగడి నెయ్యి దీపారాధనకు విరాళం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం రంగనాయకుల పేటలో వేంచేసియున్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి దేవస్థానం నందు గురువారం భూపతి విజయ నాయుడు, హైదరాబాదు వాస్తవ్యులు శ్రీ స్వామి వారి సన్నిధికి ఆవు నెయ్యి దీపారాధన చేయుటకు రూ. 1,10,116/-లు విరాళాన్ని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డికి అందజేశారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులు విరివిరిగా విరాళాలు సమర్పించాలని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డి కోరారు.

## పంచకట్టు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణానికి చెందిన డాక్టర్ చీదెళ్ళ రవికాంత్ డాక్టర్‌బి హరిత దంపతుల కుమారుడు వెంకటసాయి కిన్షక్ దేవ్, చీదెళ్ళ సురేష్ అనూష దంపతుల కుమారులు వెంకటసాయి వేదాన్ష్ పంచ కట్టు కార్యక్రమం కావలి పట్టణంలో బృందావన కాలనీ కళ్యాణమండపంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. అనంతరం చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తట్టవర్తి రమేష్, తట్టవర్తి వాసు, మాల్యాద్రి రెడ్డి, మస్తాన్ రెడ్డి, ప్రసాద్, బొంత శ్రీనివాసులు తదితరులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

## 30న విభిన్న ప్రతిభావంతులకు వైద్య శిబిరం ఏర్పాటు

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలంలోని విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉచిత ఉపకరణాల పంపిణీ నిమిత్తం సమగ్ర శిక్ష నెల్లూరు వారి ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన ఆత్మకూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించబడుతుందని ఏఎస్పేట మండల విద్యాశాఖ అధికారులు ఎం.జ్యోతి, డి.సాయి ప్రసాద్ తెలిపారు. ఈ వైద్య శిబిరమునకు ఆరు నుంచి 17 సంవత్సరాల లోపు దివ్యాంగ విద్యార్థులు అర్హులని వీరికి ప్రత్యేక వైద్య పరీక్షలో నిర్వహించి ఉపకరణాలకు సిఫారసు చేస్తారని పేర్కొన్నారు కావున దివ్యంగా విద్యార్థులు 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, యుడిఐడి గుర్తింపు కార్డు తీసుకుని క్యాంపుకు హాజరు కావాలని ఎంఈఓలు కోరారు. ఈ శిబిరంలో గుర్తించిన విద్యార్థులకు అలింకో సంస్థ ద్వారా వినికిడి యంత్రం, వీల్ చైర్, సిపి చైర్, రొలేటర్స్, ఎంఆర్ కిట్, బ్రెయిలీ కిట్, తదితర ఉపకరణాలు త్వరలో అందజేయబడతాయని పేర్కొన్నారు. కావున మండలంలోని విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ జ్యోతి డి.సాయి ప్రసాద్‌లు కోరారు.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన బొల్లినేని



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గంగుల వారి చెరువుపల్లి పంచాయతీ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కప్పా శ్రీనివాసరాజు కుటుంబ సభ్యులను గురువారం టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీనివాసరాజు ఆకస్మిక మరణం తనను కలిచివేసిందని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో గ్రామ అభివృద్ధి కోసం శ్రీనివాసరాజు ఎంతో కృషి చేశారని గుర్తుచేసుకున్నారు. దశదినకర్మ నిర్వహణ కోసం బొల్లినేని వెంకట రామారావు 15వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.

## తెలుగును పాలనా భాషగా పటిష్టంగా అమలు చేయాలి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** తెలుగు భాషను పాలనాభాషగా పటిష్టంగా అమలు చేయాలని లోక్ సత్తా ఉద్యమ సంస్థ సమన్వయ కమిటీ సభ్యులు ఎం.మాలకొండ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ పాలన కార్యక్రమాలన్నీ తెలుగులోనే నిర్వహించాలన్నారు. ప్రాథమిక విద్యను మాతృభాషలో కనీసం 30శాతం అభ్యసించుకుంటే అది మృత భాషగా మారుతుందని యునెస్కో హెచ్చరించిందన్నారు. జిల్లాలో అధికార భాష శాఖలను ఏర్పాటు చేసి తీరుతిన్నుల పై పరిశీలించాలని కోరారు. రచయితలు, కవులు కళాకారులు, మేధావులు నిరంతరం తెలుగు భాషకు వన్నె తెచ్చే విధంగా కృషి చేయాలన్నారు. వ్యవహారిక భాష పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు వారిని స్ఫూర్తిగా తీసుకొని తెలుగు భాష పరిరక్షణకు రాష్ట్ర తెలుగు అధికార భాషా సంఘం, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## పాల ట్యాంకర్ ఢీకొని వ్యక్తి మృతి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం బుక్కాపురం పంచాయతీ పరిధిలోని కాశీనాయన ఆశ్రమం సమీపంలో పాల ట్యాంకర్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది బంధువుల వివరాల మేరకు దుత్తలూరు మండలం తురకపల్లి గ్రామానికి చెందిన దేవళ్ళ పోలయ్య లక్ష్మమ్మ దంపతుల కుమారుడు దేవళ్ళ పవన్ కళ్యాణ్ బుక్కాపురం పంచాయతీ పరిధిలోని కెమికల్ ఫ్యాక్టరీ లో విధులకు హాజరయ్యేందుకు తన స్వగ్రామం నుండి బయలుదేరి చద్రపడియా గ్రామ సమీపంలోని కాశీనాయిని ఆశ్రమం సమీపానికి రాగా ఎదురుగా వస్తున్న పాల ట్యాంకరు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు వెంటనే అక్కడున్న స్థానికులు వింజమూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు పోలీసులకు సమాచారాన్ని అందించగా ఎస్ఐ వీర ప్రతాప్ వైద్యశాలకు చేరుకొని సమాచారాన్ని సేకరించి పోస్టుమార్టం కోసమై ఆత్మకూరుకు తరలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండల పరిధిలోని నందిగుంట గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై బుధవారం రాత్రి నంది గుంట నుండి వింజమూరుకు వస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగి ఒక వ్యక్తి అక్కడికక్కడే మరణించగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. మరొక మహిళకు కాలు విరిగిన సంఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు నందిగుంట నుండి బైక్‌పై ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతున్న చిలకల విష్ణువర్ధన్ రెడ్డి ఆఫీజ్ చిలకల రాజశేఖర్ రెడ్డి ముగ్గురు బైకు పై బుధవారం రాత్రి వింజమూరుకు వస్తున్నారు జాగీర్ వనం దగ్గరికి రాగానే జామాయిల్ తోట వద్ద గుడారంలో ఉంటున్న భార్యాభర్తలిద్దరిని ఆ సమయంలో రోడ్డుపై ఉండడంతో వారిని ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న ముగ్గురిలో బైకు నడుపుతున్న విష్ణువర్ధన్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలు కాగా నెల్లూరులోని వైద్యశాలలో ఐసీయు లో చికిత్స పొందుతున్నాడు. మహిళకు కాలు విరిగి పోయింది వెంటనే చనిపోయిన వ్యక్తితో పాటు తీవ్రంగా గాయపడిన వ్యక్తిని నెల్లూరుకు తీసుకువెళ్లగా విష్ణువర్ధన్ రెడ్డి మృతి చెందాడని మరో వ్యక్తి తీవ్ర గాయాలు చికిత్స పొందుతున్నారని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## బంగ్లా సెంటర్‌లో మూత్రశాలలను ఏర్పాటు చేయాలి

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని బంగ్లా సెంటర్ ప్రాంతం లో మూత్రశాలలను ఏర్పాటు చేయాలని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మద్దూరిరాజగోపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు బంగ్లా సెంటర్‌కు ప్రతిరోజు వందలాదిమంది ప్రయాణికులు పరిసర గ్రామాల నుంచి ప్రజలు వస్తూ ఉంటారు వారిలో ఎక్కువగా మహిళలు ఉంటూ ఉంటారు వారు ఏదైనా ప్రయాణాల కోసం బస్సుల కొరకై వేచి ఉండేటువంటి సమయంలో మూత్రశాలకు వెళ్లాలంటే ఇబ్బందికరంగా ఉంటున్నారు. ఆ ప్రాంతంలో ఎక్కువగా పురుషులు ఉండేటి సమయం గనుక మహిళలు వెళ్లేందుకు తీవ్ర అసౌకర్యంగా గురవుతున్నారు. కావున ఆ ప్రాంతంలో స్థలాన్ని పరిశీలించి అనుగుణంగా మూత్రశాలను ఏర్పాటు చేసినట్లయితే వారికి ఇబ్బంది లేకుండా ఉంటుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అదే విధంగా పలువురు మహిళలు కూడా ఈ విషయాన్ని తెలియజేస్తున్నారు కావున వస్తున్న పంచాయతీ అధికారులు కానీ సంబంధించిన అధికారులు గానీ పరిశీలించి సమస్యను పరిష్కరించగలరని కోరుతున్నారు.

## కాకు మహేష్‌ను పరామర్శించిన బొల్లినేని



**కలిగిరి/వింజమూరు, మేజర్‌న్యూస్ :** మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కాకు మహేష్ తాత దొడ్ల వెంకటరత్నం ఈ ఉదయం పరమపదించారు. ఈ దుర్వార్త తెలుసుకున్న టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు వెంటనే కాకు మహేష్ నివాసానికి చేరుకున్నారు. ఆయన పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించిన ఆయన, కుటుంబ సభ్యులను ఓదారుస్తూ వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పెద్దలను కోల్పోవడం ప్రతి కుటుంబానికి తీరని లోటని, ఇలాంటి కష్టకాలంలో తమ తోడ్పాటు ఎల్లప్పుడూ ఉంటుందని బొల్లినేని భరోసా ఇచ్చారు.

# పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్యభద్రత లక్ష్యంగా సమాయనిధి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పేద,మధ్యతరగతి ప్రజల ఆరోగ్యభధ్రత ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధులు మంజూరు చేస్తున్నారని రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన తమ కార్యాలయంలో ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన 100మందికి 83.34లక్షల రూపాయల ముఖ్యమంత్రి సమాయ నిధుల చెక్కులను పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని ఆత్మకూరు మున్సిపాలిటీ, ఆత్మకూరు, మర్రిపాడు, సంగం, ఏఎస్‌పేట, అనంతసాగరం, చేజర్ల మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఈచెక్కులను ఆయా మండలాల తెలుగుదేశం నాయకుల సమక్షంలో మంత్రి ఆనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వివిద రకాల వ్యాధులకు వైద్యం చేయించు కోలేక ఆర్థికంగా ఇబ్బందిపడుతున్న కుటుంబాలకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సిఎం చంద్రబాబు ఉదారంగా ఆర్థికసాయమందిస్తున్నార న్నారు. వారికి అండగా నిలుస్తున్నారన్నారు. 2024నుండి తమ ప్రభుత్వం వచ్చాక ఆత్మకూరు నియోజకవర్గంలో 381కుటుంబాలకు ముఖ్యమంత్రి సమాయనిధులనుండి 4.20కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించి ఆయా కుటుంబాలకు సాయమందించామని ఆనం వెల్లడించారు. ప్రజల ఆరోగ్య అవసరాలను గుర్తించి ఆత్మకూరులో ఉన్న 100పడకల జిల్లా ప్రభుత్వ వైద్యశాలను 250పడకలకు విస్తరించి ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ప్రజల ఆరోగ్యం లక్ష్యంగా ప్రభుత్వ హస్పిటల్స్‌లో మెరుగైన వూద్యసేవలం



దించేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం నాయకుడు కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, ఆత్మకూరు మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మకూరు వ్యవసాయమార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, ఆత్మకూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు సుంకర పెంచలచౌదరి, పట్టణ టిడిపి ప్రధానకార్యదర్శి తోడేటి వెంకటయ్య, జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, మున్సిపల్ కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, కొప్పోలు రమాదేవి, మహబూబ్‌బాషా, గౌస్‌బాషా,పొడమేకల పెంచలయ్యయాదవ్, వివిద మండలాలకు చెందిన తెలుగుదేశం నాయకులు దేవరాల గంగాధర్‌యాదవ్, యర్రమల్లచిన్నారుడ్డి, కాటంరెడ్డి నారశింహారెడ్డి, అబ్బూరు రమేష్‌నాయుడు, బాణా శ్రీనివాసులురెడ్డి, శ్రీనివాసయాదవ్, శేషం హజరత్‌బాబు, పలువురు ప్రజాప్రతినిధులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.20వేలు జరిమానా

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** చిల్లకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తీపనూరు గ్రామంలో ఒక మైనర్ బాలికను కిడ్నాప్ చేసి లైంగిక దాడికి పాల్పడినాడని నమోదైన కేసులో నిందితుడు కన్నా శ్రీనివాసులపై ఆరోపణలు రుజువైనందున అతనికి 20సంవత్సరాల జైలుశిక్ష 20వేల రూపాయల జరిమానా విధిస్తూ నెల్లూరు జిల్లా ఫోక్సో కోర్టు స్పెషల్ జడ్జి సిరిపిరెడ్డి సుమ గురువారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. చిల్లకూరు మండలం తీపనూరు గ్రామానికి చెందిన నిందితుడు కన్నా శ్రీనివాసులు అదే గ్రామానికి చెందిన 17 ఏళ్ల వయసుగల మైనర్ బాలికపై కన్నేసి ప్రేమించానని పెళ్ళిచేసుకొంటానని నమ్మబలికి అవకాశం కోసం ఎదురు చూడసాగాడు. బాధిత బాలికకు పెళ్లి సంబంధాలు చూడడంతో



నిందితుడు ఎలాగైనా ఆ బాలికపై లైంగిక దాడికి పాల్పడే దురాలోచనతో ఆ బాలికను కిడ్నాప్ చేసి పలుచోట్ల దాచిపెట్టాడు. ఈ నేపథ్యంలో 2021 జూలై 14న ఈ సంఘటన జరుగగా మైనర్ బాలిక ఆచూకీ తెలియక ఆమె తల్లిదండ్రులు జూలై 17న ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడు కన్నా శ్రీనివాసులపై కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. కేసువిచారణ అనంతరం న్యాయ మూర్తి పైమేర తీర్పు చెప్పారు. కేసును అప్పటి గూడూరు సబ్ డివిజన్ పోలీస్ అధికారి రాజగోపాల్ రెడ్డి దర్యాప్తు చేశారు. ఈ కేసులో కోర్టు లైజన్ ఆఫీసరుగా ఏఎస్ఐ ఎం.అహ్మద్ బాదుషా వ్యవహరించారు. ప్రాసిక్యూషన్ తరపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దూబిశెట్టి చంద్రశేఖర్ వాదించారు.

## స్మార్ట్‌కార్డులు అత్యంత ప్రయోజనకరం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం వినియోగ దారులకు అత్యంత ప్రయోజ నకరంగా ఉండేలా రేషన్ స్మార్ట్ కార్డులను రూపొందించిందని ఆత్మకూరు మండలం సాతానుపల్లికి చెందిన సోమశిల ప్రాజెక్ట్ వైస్‌చైర్మెన్ పూనుగుంట ధనుంజయ పేర్కొన్నారు. ఆయన తమ స్వగ్రామమైన సాతానుపల్లిలో వినియోగదారులకు స్మార్ట్‌కార్డులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈస్మార్ట్‌కార్డుల వలన ఎలాంటి తప్పిదాలకు, మోసాలకు అవకాశం ఉండబోదన్నారు. ప్రభుత్వం ప్రజలసంక్షేమం దృష్ట్యా స్మార్ట్‌కార్డుల ద్వారా సరుకులను పారదర్శకంగా పంపిణీ జరిగేలా, ఇంకా మరిన్ని రకాల సరుకులను పంపిణీ చేయాలన్న యోచనతో నూతనంగా కార్డులను రూపొందించిందన్నారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబు ఆదేశాలమేరకు రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలమేరకు స్మార్ట్‌కార్డులను ప్రజలకు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈకార్డులు వినియోగదారులకు మరింత ప్రయోజనకరంగా ఉంటాయన్నారు. సక్రమంగా ప్రతినెలా సరుకులు అందుతాయని ధనుంజయ పేర్కొన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం నాయకులు జి.పెంచలరావు, క్రాంతికిరణ్, హరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో వినాయక చవితి

**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలంలో వాడ వాడల వినాయక చవితి సంబరాలు అంబరాన్నిఅంటాయి. వినాయక చవితి సందర్భంగా గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ కొత్తూరు గ్రామంలో యువత ఆధ్వర్యంలో గణనాధుని ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు.



## ఉపాధ్యాయునికి సన్మానం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని నేలటూరు పంచాయతీ సర్వరాబాదు ప్రాథమిక పాఠశాలలో గురువారం ఇటీవల పదవీ విరమణ పొందిన గడ్డం ప్రకాశరా వుదంపతులను గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. గ్రామంలో ఎంతోమంది విద్యార్థులకు సమయంతో పని లేకుండా విద్యాబుద్ధులు నేర్పి వారి బంగారు భవిష్యత్తుకు ఉపాధ్యా యుడు ప్రకార్రావు బాటలు వేశారన్నారు. ఆయన కృషివల్ల గ్రామంలో పలువురు సాఫ్టవేర్, ప్రభుత్వ ఉద్యోగులుగా పని చేస్తున్నారన్నారు. ప్రకాశ్రవును ప్రతిఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు గడ్డం శ్రీనివాసులు, దారపనేని తిరుపాలు, నారాయణ, చెన్నరాయుడు, పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఆటవీ శాఖలో బహిరంగ వేలంపాట

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక అటవీ శాఖ కార్యాలయంలో గురువారం కలపకు బహిరంగ వేలంపాట నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజ్ అధికారి బీఎస్ కుమారరాజా మాట్లాడుతూ విజయవాడ- బెంగుళూరు వరకు చేపడుతున్న 554-జీ జాతీయ రహదారి నిర్మాణంలో సీతారామపురం రిజర్వు ఫారెస్టులో 28.09 హెక్టార్లలో సేకరించిన వంటచెరకు 325.80 సీఎం టీ టింబర్ 32,113 సిఎంటీలకు బహిరంగ వేలంపాట నిర్వహించడం జరిగిందన్నారు. ఈ వేలంపాటలో ఎనిమిది మంది పాల్గొనగా దేకూరుపల్లి గ్రామానికి చెందిన కావేటి వెంకటేశ్వర్లు వంట చెరకు రూ.4లక్షలు, టింబర్ రూ.65 వేలకు హెచ్చు పాట పాడి దక్కించుకొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్వో చినవెంకటయ్య, ఏబీవో బచ్చుల వెంకటేశ్వర్లు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఆనంను సన్మానించిన ఆర్యవైశ్యులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డిని ఆత్మకూరు ఆర్యవైశ్య సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. ఆత్మకూరు చరిత్రలో ఎన్నడేలేని విధంగా వైశ్యులను మంత్రి రామనారాయణరెడ్డి గుర్తించారని, ఆత్మకూరు సిండికేట్ రైతుసేవాసహకారసంఘ చైర్మెన్‌గా ఆర్యవైశ్య ప్రముఖుడు పరిటాల సత్యనారాయణను నియమించారు. దాంతో సత్యనారాయణ, ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు దోర్నాదుల సురేష్ బాబు, పొన్నూరు హజరత్తయ్య, దోర్నాదుల మల్లికార్జున, పలువురు వైశ్య సంఘ ప్రముఖులు మంత్రి ఆనంను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్యసంఘ నాయకులు టీడీపీ నాయకుడు తాళ్ళూరు గిరినాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డిలను కూడా శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.



## దివ్యాంగుల పెన్షన్ల రద్దు అన్యాయం : వైసీపీ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** దివ్యాంగుల పెన్షన్లను వివిద సాకులతో ప్రభుత్వం రద్దు చేయడం అన్యాయమని వైసిపి నాయకులు పేర్కొన్నారు. పెన్షన్ల రద్దుకు నిరసనగా గురువారం వారు ఆందోళనకు దిగారు. ఎండివో పి.రఫీఖాన్‌కు ఒక వినతిపత్రం అందజేశారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పిలుపుతో తాము ఈకార్యక్రమం చేపట్టామన్నారు. దివ్యాంగుల పట్ల మానవతాదృక్పథంతో ఉండాల్సిన రాష్ట్ర ప్రభుత్వం విధివంచితులైన దిగ్యాంగుల పెన్షన్లు రద్దుచేసి వారిని మానసికంగా వేధిస్తుందన్నారు. ఈ పెన్షన్లతోనే జీవనం సాగించే దివ్యాంగులు వీధునపడుతున్నారని వారు పేర్కొన్నారు. ఆహారం, వైద్యం తదితరాలకు దివ్యాంగుల పెన్షన్ ఆసరాగా ఉంటుండగా ఆపెన్షన్లు రద్దుచేయబూనడం అత్యంత విచారకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి, బట్టేపాడు సొసైటి మాజీ చైర్మెన్ వాసిపల్లి లక్ష్మిరెడ్డి, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.




## అమరవీరుల ఆశయాలు కొనసాగిస్తాం : సీపీఎం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** 2000 ఆగష్టు 28వతేదీన హైదరాబాదులో పెంచిన విద్యుత్‌చార్జీలకు వ్యతిరేకంగా ఉద్యమించిన ఉద్యమకారులపై జరిపిన కాల్పుల్లో మీతిచెందిన వారిని స్మరించుకుంటూ గురువారం ఆత్మకూరులో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. 25ఏళ్ళ క్రితం విద్యుత్ ఉద్యమంలో పోలీసుల కాల్పుల్లో మృతిచెందిన బాలస్వామి, రామకృష్ణ, విష్ణువర్ధన్‌లను స్మరించుకుంటూ స్థానిక బస్టాండులోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. అమరులను వారు కీర్తిస్తూ వారి త్యాగాలను వృధాగా పోనివ్వబోమన్నారు. వారి ఆశయాల సాధనకు కృషిచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ సిపిఎం కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, సిఐటియు జిల్లా నాయకుడు జి.వి.శివప్రసాద్, సిఐటియు మండల అధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య, ఆవాజ్ కమిటీ ప్రతినిధి యస్థాని, సిపిఎం నాయకులు నాగేంద్ర, జిలాని, రమణయ్య, మస్తాన్, నరశింహులు, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



## నూతన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు

**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం మేజర్ పంచాయతీలోని బేతనీయపేటలో లోవోల్టేజి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని టిడిపి నాయకులు గోచిపాతల సంజయ్ గ్రామస్తులు ఆధ్వర్యంలో కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో స్పందించిన ఎమ్మెల్యే మండల విద్యుత్ ఏఈ జడరాయ్ సమస్యను పరిష్కరించాలని తెలపడంతో వెను వెంటనే స్పందించి రెండు 63కేవిఏ ట్రాన్స్ఫార్మర్ ల స్థానంలో సామర్థ్యం పెంచి రెండు నూతన 100 కేవిఏ ట్రాన్స్ఫార్మర్ లు బేతనియపేట గ్రామస్తుల సహకారంతో గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాగులవరం పిఏసిఎస్ చైర్మన్ చిలకపాటి వెంకటేశ్వర్లు, పులివెందల వినోద్, పులిందల సుబ్బరాయుడు, ఎండ్లూరి రాజేంద్ర, కందల బన్నీ సైరస్ కందల డ్యాని పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా గణేశుని ఉత్సవాలు

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** వినాయక చవితి వచ్చిందంటే చాలు తెలుగు రాష్ట్రాల్లో వీధులన్నీ గణపతి విగ్రహాలతో కళకళలాడుతాయి. వినాయక చవితి కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, అది ఐక్యతకు, సమాజ చైతన్యానికి ప్రతీక.పల్లె, పట్టణం అనే తేడా లేకుండా ప్రతి వీధిలోనూ రకరకాల మండపాలు, వాటిలో రంగురంగుల, విభిన్న భంగిమల్లోని గణనాథులు దర్శనమిస్తాయి. భక్తులు భక్తిశ్రద్ధలతో నవరాత్రులు పూజలు చేసి, రకరకాల నైవేద్యాలు సమర్పిస్తారు. ఈ ఏడాది నెల్లూరులో వినాయక చవితి సందడి అంబరాన్నంటింది. కళాకారులు తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ వినూత్న విగ్రహాలను రూపొందించారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని మట్టి వినాయకులకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. చాలా చోట్ల కొన్ని ప్రైవేట్ సంస్థలు, స్వచ్ఛంద సేవకులు ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేసారు. కొన్ని చోట్ల విగ్రహాల తయారీలో విభిన్న వస్తువులను ఉపయోగించి ఆకట్టుకుంటున్నారు. ఈసారి వినాయక చవితి వేడుకలకు సాంకేతికత కూడా తోడయ్యింది. లైటింగ్, సౌండ్ సిస్టమ్స్ వంటి ఆధునిక పరికరాలతో మండపాలను అలంకరించి, మరింత ఆనందంగా పండుగను జరుపుకుంటున్నారు. భక్తులు ఎంతో ఉత్సాహంగా, భక్తిశ్రద్ధలతో ఈ





నవరాత్రి ఉత్సవాలను జరుపుకుంటూ ఉన్నారు. నెల్లూరు కనకమహల్ సిఎంఆర్ సెంటర్ దగ్గర రుద్రాక్షలతో విఘ్నేశ్వరుని ప్రత్యేకంగా రూపొందించారు. శివాజీ సెంటర్,మండపాల వీధి,కాపు వీధి,ఝాన్సీ రాణి సెంటర్,లంబోదర సెంటర్, చిన్న బజార్ తదితర ప్రదేశాల్లో భారీ సెట్టింగులతో, దీపకాంతులతో ఎన్నడూ లేనటువంటి అద్భుతంగా గణేష్ మండపాలు ఏర్పాట్లు చేశారు. మంత్రి నారాయణ దంపతులు పలువురు రాజకీయ నాయకులు గణేష్ మండపాలను దర్శించుకున్నారు.









# శ్రీవారి సేవలో ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్, మంత్రి నారాయణ

- దేశం శక్తివంతంగా ఎదగాలి : ఉపరాష్ట్రపతి అభ్యర్థి రాధాకృష్ణన్
- కంచిమఠాన్ని సందర్శించిన రాధాకృష్ణన్, నారాయణ
- శేష వస్త్రంతో సత్కరించిన తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రపంచ దేశాలలో భారత్ శక్తివంత మైన దేశంగా ఎదగాలని తిరుమల శ్రీవారిని ప్రార్థించినట్లు ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థి రాధాకృష్ణన్ తెలిపారు. తిరుమల శ్రీవారిని గురువారం నైవేద్య విరామ సమయంలో ఇండియా ఉపరాష్ట్రపతి అభ్యర్థి సిపి రాధా కృష్ణన్ తోపాటు.. మంత్రి నారాయణ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బిఆర్ నాయుడు ఉపరాష్ట్రపతి అభ్యర్థి రాధాకృష్ణను శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆధ్యాత్మికత ఒక్కటే ఉన్నతమైన మానవ జీవన విధానమని, ఆధ్యాత్మికం వలన స్వీయ నియంత్రణ, క్రమశిక్షణ సిద్ధిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. స్వామి అనుగ్రహంతో దేశప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు వెల్లడించారు. తిరుమల శ్రీవారి దర్శనం అనంతరం తిరుపతిలోని కంచి మఠాన్ని సందర్శించారు. ఆయన వెంట మంత్రి నారాయణ, తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఉన్నారు.



కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామివారి అనుగ్రహం పొంది ఆశీస్సులను అందుకున్నారు. తిరుమల, తిరుపతి పర్యటన అనంతరం రేణిగుంట విమానాశ్రయం నుంచి మహారాష్ట్ర గవర్నర్ సీపీ. రాధాకృష్ణన్ తిరుగు ప్రయాణం అయ్యారు. ఆయనకు మంత్రి పి.నారాయణ, కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ వీడ్కోలు పలికారు. బొకేలు అందజేసి శాలువాతో సత్కరించారు. బీజేపీ నాయకులు, తుడా ఛైర్మెన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ఉన్నారు.

# వయోజనులను అక్షరాస్యులుగా చేయండి : డీడీ మాధురి



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని నిరక్షరాస్యులైన వయోజనులను గుర్తించి, వారందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వర్తించాలని కార్పొరేషన్ డిప్యూటీ డైరెక్టర్ మాధురి సచివాలయ కార్యదర్శులకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహణలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర (న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం) కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సచివాలయ వార్డు ఉమెన్ ప్రొటెక్షన్ కార్యదర్శులు, ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెస్ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ప్రభుత్వ నిర్దేశాల మేరకు 'అండర్స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ' అమలులో భాగంగా అక్షర ఆంధ్ర అక్షరాస్యత కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమం అమలులో భాగంగా నగర వ్యాప్తంగా నిరక్షరాస్యత ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, వయోజన విద్య అందించాల్సిన వ్యక్తుల వివరాలను సేకరించాలని సూచించారు. మెప్మా విభాగం నుంచి ఉపాధ్యాయులను ఎంపిక చేయడంతో పాటు, పి 4 కార్యక్రమం అమలులో భాగంగా మార్గదర్శకులుగా మారిన ప్రజల నుంచి స్వచ్ఛందంగా బోధన అందించే వ్యవస్థను రూపొందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గుర్తించిన ప్రజలందరికీ వయోజన విద్యకు అవసరమైన శిక్షణ తరగతులు నిర్వహించేందుకు అవసరమైన ఉల్లాస్ మొబైల్ యాప్, దీక్ష పోర్టల్ తదితర అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామని తెలిపారు. నెలవారీ సమీక్ష సమావేశాలను అధికారులు అందరితో నిర్వహించి పురోగతిని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేదించేలా అన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

సూర్య



## విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9000483583

# జలదంకిలో సేద్యపు ఎడ్లబండ లాగుడు పోటీలు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ జానకి రామలింగేశ్వర స్వామి ఆలయంలో వినాయక చవితిని పురస్కరించుకుని ఉత్సవ కమిటీ శివాలయం యూత్ ఆధ్వర్యంలో ఎడ్లు బండలాగుడు పోటీలను బుధ వారం నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ఎంతో ఉత్సాహంతో 15 జతలు ఎడ్లు పోటీలలో పాల్గొన్నాయి. ఈ పోటీలలో కొట్టే పాలెంకు చెందిన ఎడ్లు మొదటి స్థానంలో నిలవగా వేలమూరి బ్రదర్స్ 25వేల రూపాయలు, గోగులపల్లి చెందిన ఎడ్లు రెండవ స్థానంలో నిలవగా దండా బ్రదర్స్ 20వేల రూపాయలు, గొగులపల్లి శీను మూడో స్థానంలో నిలవగా పులిగుంట మహేంద్ర రెడ్డి 15వేల రూపాయలు, కొట్టే పాలేంకు చెందిన ఎడ్లు నాలుగో స్థానంలో నిలవగా గంటా సుబ్బా నాయుడు, గోసు మాల్యాద్రి, కొట్టేపాలేంకు చెందిన ఎడ్లు 5వ స్థానంలో నిలువుగా రామాల అరుణ్ కుమార్ రెడ్డి 5వేల రూపాయలు బహుమతులు అందజేశారు పోటీలో పాల్గొన్న ప్రతి జతకు కమిటీ సభ్యులు ప్రోత్సాహ బహుమతులను అందించారు. ఎడ్లపోటీలు ఏర్పాటు చేయడంతో చుట్టుపక్కల గ్రామాలు ప్రజలు ఎంతో సంతోషంతో తిలకించారు.

# మేయర్‌ను కలిసిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇద్దరు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు గురువారం నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్‌ను ఆమె చాంబర్లో మర్యాద పూర్వకంగా కలిశారు. నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగంలో ఉన్న రామ్మోహన్ రావు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను ఈఎన్‌సి పబ్లిక్ హెల్త్ విభాగానికి సరెండర్ చేయగా, మరో డిఈ వేణుగోపాల్‌ను పదోన్నతిపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా గుంటూరు నగరపాలక సంస్థకు బదిలీ చేశారు. దీంతో నగరపాలక సంస్థలో డిప్యూటీ ఇంజనీర్లు కొరత ఉండగా వారి స్థానంలో జోనల్ ఫోర్ బదిలీల్లో భాగంగా డిప్యూటేషన్ పై నెల్లూరు నగరపాలక సంస్థకు ఇద్దరు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లు బదిలీపై వచ్చారు. ఈసందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లు శ్రీనివాస్ రెడ్డి, శరత్ చంద్రలు నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేయర్ వారికి శుభాకాంక్షలు తెలిపారు.